# వర లక్ష్మీ వ్రత కల్పం

ఏవంగుణ విశేషణ విశిష్టాయామస్యాం శుభతిథౌ అస్మాకం సహ కుటుంబానాం క్షేమ, స్థైర్య, విజయ, ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య శుభఫలావాప్త్యర్థం, వర్షే వర్షే వరలక్ష్మీ ముద్దిశ్య వరలక్ష్మీ ప్రీత్యర్థం భవిష్యదుత్తర పురాణ కల్పోక్త ప్రకారేణణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే- తదంగత్వేన కలశ పూజాం కరిష్యే- కలశేన గంధపుష్పాక్షగతైరభ్యర్చ్య కలశస్యోపరిహస్తం నిధాయ.

శ్లో కలశస్య ముఖేవిష్ణుః కంఠేరుద్రస్సమాశ్రితః
మూలేత్రతస్థితో బ్రహ్మోమధ్యే మాతృగణాస్మృతాః
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా ఋగ్వేదో థ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చసహితాస్సర్వేకలశాంబు సమాశ్రితాః
ఆయాంతు లక్ష్మీ పూజార్థం దురితక్షయకారకాః
గంగేచ, యయునైచైవ, గోదావరి, సరస్వతి నర్మదా, సింధు, కావేరి జలేస్మిన్ సన్నింధికురు ఏవం కలశ పూజాం కుర్యాత్ ఆదౌ గణాధిపతి పూజాం కుర్యాత్ అనంతరం వరలక్ష్మీ పూజామారభేత్.

వరలక్ష్మీ ధ్యానం ః పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే నారాయణ ప్రియేదేవి, సుప్రీతా భవసర్వదా
షోడశోపచార పూజా ప్రారంభః

క్షీరోదధి సంభూతే కమలే కమలే కమలాలయ సుస్థిరాభవమే గేహే సురాసుర నమస్కృతే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః సర్వ మంగళ మాంగళ్యే విష్ణు వక్షస్థలాలయే, ఆవాహయామి.
దేవిత్వాం, సుప్రీతాద్భవ సర్వదా ఆవాహయామి.
సూర్యాయుతనిభస్ఫూర్తే సమర్పయామి
శుద్ధోదకం చపాత్ర స్థం గంధపుష్పాది మిశ్రితం, అర్ఘ్యం దాస్యామితే దేవి గృహాణ సురపూజితే అర్ఘ్యం సమర్పయామి .
సువాసితజలం రమ్యం సర్వతీర్థ సముద్భవం పాద్యం గృహాణ దేవీత్వం సర్వ దేవ నమస్కృతే పాద్యం సమర్పయామి.
సువర్ణకలశానీతం చందనాగురు సంయుతం గృహాణా చమనం దేవీ మయాదత్తం శుభప్రదే ఆచమనీయం సమర్పయామి.
పయోదధి ఘృతోపేతం, శర్కరామధు సంయుతం, పంచామృత స్నానమిదం గృహాణ కమలాలయే పంచామృతస్నానం సమర్పయామి.
గంగాజలం మయానీతం మహాదేవశిరస్థితం శుద్ధోదకస్నానమిదం గృహాణవిధుసోదరి, శుద్ధోదక స్నానం సమర్పయామి.

యుగ్మం సమర్పయామి.

కేయూర కంకణైర్దివ్యై ర్హారనూపురమే విభూషణాన్య మూల్యాని గృహాణ ఋషిపూజితే ఆభరణావి సమర్పయామి.

తప్తహేమకృతం సూత్రం ముక్తాదామవిభూషితం ఉపవీతమిదం దేవి గృహాణ్త్వ శుభప్రదే ఉపవీతం సమర్పయామి.

కర్పూరాగరుకస్తూరీ గోరోచనాది అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలియాన్ స్తండులాన్ హరిద్రాకుంకుమోపేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే అక్షతాన్ సమర్పయామి.

మల్లికాజాజి కుసుమైశ్చంపకైర్వకుళైస్తథా నీలోత్పలైశ్చ కల్హారె పూజయామి.

హరిప్రియే పుష్పాణి పూజయామి.

అథాంగపూజా చంచలాయై నమః పాదౌ పూజయామి.

చపలాయై నమః జానువీ పూజయామి!

పీతాంబరధరాయే నమ: ఊరూంపూజయామి!

కమలవాసిన్యై నమ: కటింపూజయామి!

పద్మాలయాయైనమ: నాభింపూజయామి!

మదనమాత్రే నమ: స్తనౌపూజయామి!

కంబుకంఠ్యై నమ: కంఠంపూజయామి!

సుముఖాయైనమ: ముఖంపూజయామి!

సువేత్రాయై నమ: నేత్రౌపూజయామి!

రమాయై నమ: కర్ణౌపూజయామి!

కమలాయైనమ: శిర: పూజయామి!

శ్రీ వరలక్ష్మ్యై నమ: సర్వాణ్యంగాని పూజయామి.

## శ్రీ వరలక్ష్మి అష్టోత్తర శతనామ పూజ

(ప్రతి పేరునకు చివర "నమ:' అనుకొనవలెను.)

ఓం ప్రకృత్యై

ఓం వికృత్యై

ఓం విద్యాయై

ఓం సర్వభూతహితప్రదాయై

ఓం శ్రద్ధాయై

ఓం విభూత్యై

ఓం సురభ్యై

ఓం మరభ్యై

ఓం పరమాత్మికాయై

ఓం వాచ్యై

ఓం పదమాలయాయై

ఓం శుచ్యై
ఓం స్వాహాయై
ఓం స్వాహాయై
ఓం స్వధాయై
ఓం సుధాయై
ఓం ధన్యాయై
ఓం హిర్ణ్మయ్యై
ఓం లక్ష్మ్యై
ఓం నిత్యపుష్టాయై
ఓ విభావర్యై
ఓమ ఆదిత్యై
ఓం దిత్యై
ఓం దిప్తాయై
ఓం వసుధాయై
ఓం వసుధారిణ్యై
ఓం కమలాయై
ఓం కాంతాయై
ఓం కామాక్ష్యై
ఓం క్రోధసంభ్వాయై
ఓం అనుగ్రహప్రదాయై
ఓం బుద్ధ్యై
ఓం అనఘాయై
ఓం హరివల్లభాయై
ఓం అశోకాయై
ఓం అమృతాయై
ఓం దీప్తాయై
ఓం లోక శోక వినాశిన్యై
ఓం ధర్మ నిలయాయై
ఓం కరునాయై
ఓం లోకమాత్రే
ఓం పద్మప్రియాయై
ఓం పద్మహస్తాయై
ఓం పద్మాక్ష్యై
ఓం పద్మసుందర్యై

ఓం పద్మముఖీయై

ఓం పద్మనాభప్రియాయై

ఓం రమాయై

ఓం పద్మమాలధరాయై

ఓం దేవ్యై

ఓం పద్మిన్యై

ఓం పద్మగంధిన్యై

ఓం పుణ్యగంధాయై

ఓం సుప్రసన్నాయై

దశాంగం గుగ్గులోపేతం సుగంధంసుమనోహరం ధూపం దాస్యామితేదేవి శ్రీ వరలక్ష్మి గృహాణత్వం - ధూపం సమర్పయామి!

ఘృతా_క్తసర్తి సంయుక్త మంధకారవినాశకం! దీపం దాస్యామితే దేవి గృహాణ ముదితాభవ, దీపం సమర్పయామి!

నైవేద్యం షడ్రసోపేతం దద్ధిమధ్వాజ్య సంయుతం, నానాభక్ష్య ఫలోపేతం గృహాణ హరివల్లభే, నైవేద్యం సమర్పయామి!

ఘనసార సుగందేహ్న మిశ్రితం పుష్పవాసితం పానీయం గృహ్యాతాం దేవి విమలం సుమనోహరం, పానీయం సమర్పయామి!

పూగీ ఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతమ్, కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యాతాం, తాంబూలం సమర్పయామి!

నీరాజనం మయానీతం  కర్పూరేణ సమన్వితం, తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యాతాం విష్ణువల్లభే, నీరాజనం సమర్పయామి.

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా, మంత్రపుష్పం సమర్పయామి!

యానాకానిచ పాపాని జన్మాంతర కృతానిచ తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే, ప్రదక్షిణం సమర్పయామి!

నమస్తే లోకజననీ నమస్తే విష్ణువల్లభే పాహిమాం భక్తవరదే వరలక్ష్మి నమో నమ:

శ్రీ వరలక్ష్మి దేవతాయై నమ: ఆత్మ ప్రదక్షిణ నమస్కారామ్ సమర్పయామి!

## అథ: తోర గ్రంధి  పూజ

కమాలయై నమ: ప్రధమగ్రందిం పూజయామి!

రమాయై నమ: ద్వితీయగ్రంధిం పూజయామి!

లోకమాత్రే నమ: తృతీయ గ్రంధిం పూజయామి!

సర్వజనన్యై నమ: చతుర్ద గ్రంధిం పూజయామి!

క్షీరాబ్దితనయాయై నమః షష్ఠగ్రంధిం పూజయామి!

విరూపాక్షిణ్యై నమః సప్తగ్రంధిం పూజయామి!

చంద్రసోదర్యై నమః అష్టగ్రంధిం పూజయామి!

హరివల్లభాయై నమః నవమగ్రంధిం పూజయామి!

## తోరబంధన మంత్రం

బథ్నామిదక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభి వృద్ధించ మమసౌఖ్యందేహిమే రమే (ఈ మంత్రము పఠనము చేయుచు తోరము కట్టుకొనవలయును) వామనవిధిః ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తిః దాతవ్యం ద్వాదాశాపూరం వాయనం హి ద్విజాయతే! వామనదానమంత్రం:- ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతిచ, ఇందిరాతార కోభాభ్యా మిందిరాయై నమో నమః! ఇతి పూజా విధానం సంపూర్ణమ్.

## అథ కథా ప్రారంభః

సూతపౌరాణికుడు శౌనకుడు మొదలగు మహర్షులను జూచి యిట్లనియె.

మునివరులారా! స్త్రీలకు సర్వసౌభాగ్యములు గలుగునట్టి యొక వ్రతమును పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పినదానింజెప్పెద వినుండు.

కైలాస పర్వతమున వజ్రవిద్రుమ వైఢూర్యాదిమణిగణఖచితంబగు సింహాసనమునందు పరమేశ్వరుడు కూర్చుండి యుండ, పార్వతీదేవి పరమేశ్వరునకు నమస్కరించి

“దేవా! లోకంబున స్త్రీలు ఏవ్రతంబొనర్చి సర్వసౌఖ్యంబులు పుత్రపౌత్రాదులంగలిగి సుఖం బుగనుందురో అట్టి వ్రతంబు నానతీయవలయు” ననిన నప్పరమేశ్వరుండిట్లనియె,

“ఓ మనోహరీ! స్త్రీలకి పుత్రపౌత్రాది సంపత్తులు గలుగంజేసెడి వరలక్ష్మీ వ్రతంబును నొక వ్రతంబుగలదు. ఆ వ్రతంబును శ్రావణమాస శుక్లపక్ష పూర్ణిమకు ముందుగవచ్చెడి శుక్రవారమునాడు చేయవలయు ననిన పార్వతీదేవి యిట్లనియె

“ఓ లోకారాధ్యా! నీవానతిచ్చిన వరలక్ష్మీ వ్రతంబును ఎట్లు చేయవలయును ఆ వ్రతంబునకువిధియేమి ఏ దేవతను బూజింపవలయును పూర్వంబెవరిచే నీవ్రతం బాచరింపబడియె వీనినెల్ల వివరంబుగా వచియింపవలయునని ప్రార్థించిన పరమేశ్వరుడు పార్వతీదేవిని గాంచి,

ఓ కాత్యాయినీ! వరలక్ష్మీ వ్రతము సవిస్తరముగ జెప్పెదవినుము.

మగధ దేశంబున కుండినంబను నొక పట్టణము గలదు. ఆ పట్టణము ప్రాకారంబుల తోడను బంగారు గోడలుగల ఇండ్లతోడను గూడియుండెను.అట్టి పట్టణము నందు చారుమతియను నొక బ్రాహ్మణ స్త్రీగలదు. ఆ వనితామణి పెనిమిటిని దేవునితో సమానుని గాదలచి ప్రతిదినంబున నుదయంబునే మేల్కొంచి స్నానంబు చేసి పుష్పంబులతో పెనిమిటిని పూజించిన పిదప అత్తమామలకు అనేక విధంబులైన ఉపచారములు చేసి యింటిపనులను జేసికొని  గయ్యాళి గాక మితముగాను ప్రియముగాను భాషించుచుండె.

ఇట్లుండగ అమ్మహాపతివ్రతయందు మహాలక్ష్మికి అనుగ్రహము కలిగి ఒకనాడు స్వప్నంబున ప్రసన్నయై ఓ చారుమతీ! నేను వరలక్ష్మి దేవిని, నీయందు నాకు అనుగ్రహము కలిగి ప్రత్యక్షమైతిని. శ్రావణ శుక్లపూర్ణిమకు ముందుగా వచ్చెడు శుక్రవారము నాడు నన్ను పూజించిన నీవు కోరిన వరంబుల నిచ్చెద నని వచించిన, చారుమతీ దేవి స్వప్నంబులోనే వరలక్ష్మీదేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే అని యనేక విధంబుల స్తోత్రముచేసి ,

ఓ జగజ్జననీ ! నీ కటాక్షంబు గలిగెనేని జనులు ధన్యులగుదురు. విద్వాంసులుగను సకల సంపన్నులగను అయ్యెదరు. నేను జన్మాతరంబున జేసిన పుణ్య విశేషముల వలన మీ పాద దర్శనము నాకు కలిగెనని జెప్పిన మహాలక్ష్మి సంతోషము జెంది చారుమతికి అనేక వరములిచ్చి యంతర్ధానంబు నొందె.

చారుమతి తక్షణంబున నిదురమేల్కాంచి యింటికి నాలుగు ప్రక్కలను జూచి వరలక్ష్మి దేవిని గానక ఓహో నేను కలగంటినని యా స్వప్న వృత్తాంతమును పెనిమిటి, మామగారు మొదలయిన వాండ్రతో జెప్పిన వారు యీ స్వప్నము మిగుల ఉత్తమమయినది. శ్రావణ మాసంబు వచ్చిన తోడనే వరలక్ష్మి వ్రతంబు అవశ్యము జేయవలసినదని చెప్పిరి.

పిమ్మట చారుమతియును, స్వప్నంబున విన్న స్త్రీలును శ్రావణమాసము యెప్పుడు వచ్చునాయని ఎదురుచూచుచుండిరి. ఇట్లుండగా వీరి భాగ్యోదయముచే శ్రావణ మాస పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారము వచ్చెను. అంత చారుమతీ మొదలగు స్త్రీలందరూ ఈ దినంబేగదా వరలక్ష్మి దేవి చెప్పిన దినంబని ఉదయమునే మేల్కాంచి స్నానము జేసి చిత్ర వస్త్రములంగట్టుకొని , చారుమతీదేవి గృహంబున నొక ప్రదేశమునందు గోమయముచే నలికి, మండపం బేర్పరచి , అందొక ఆసనంబు వైచి దానిపై క్రొత్త బియ్యము పోసి మఱ్ఱిచిగుళ్ళు మొదలగు పంచపల్లవములచే కలశం బేర్పరచి అందు వరలక్ష్మీదేవిని ఆవాహనము జేసి చారుమతి మొదలగు స్త్రీలందరు మిగుల భక్తియుక్తులై సాయంకాలమున పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే నారాయణ ప్రియే దేవి సుప్రీతా భవసర్వదా అను నీ శ్లోకంబుచే ధ్యానావాహనాది షోడశోపచార పూజలం జేసి తొమ్మిది సూత్రములు గల తోరమును దక్షిణ హస్తమునగట్టుకొని వరలక్ష్మి దేవికి నానావిధ భక్ష్యభోజ్యములను నివేదనము జేసి ప్రదక్షిణము చేసిరి.

ఇట్లొక ప్రదక్షిణము చేయగానే ఆ స్త్రీలందరికీ కాళ్ళయందు ఘల్లుఘల్లుమను నొక శబ్దము కలిగె. అంత కాళ్ళను జూచుకొనిన గజ్జెలు మొదలగు ఆభరణములు కలిగియుండ చారుమతి మొదలగు స్త్రీలందరు ఓహో

ధగధగాయ మానంబుగ మొరయుచుండ, నవరత్న ఖచితంబులైన కంకణములు మొదలగు నాభరణములుండుట గనిరి.

ఇంకను మూడవ ప్రదక్షిణంబు గావించిన తోడనే యా స్త్రీలందరు సర్వభూషణాలంకృతలైరి. చారుమతి మొదలగు నా స్త్రీల గృహములెల్ల స్వర్ణమయములై రథగజతురుంగవాహనములతో నిండియుండెను. అంత నాస్త్రీల దోడ్కొని గృహంబులకు బోవుటకు వారి ఇండ్ల నుండి గుఱ్ఱములు, ఏనుగులు, రథములను, బండ్లును, నా స్త్రీలు వరలక్ష్మీ దేవిని పూజించు స్థలమునకు వచ్చి నిలబడియుండెను.

పిదప చారుమతి మొదలగు స్త్రీలందరు తమకుకల్పోక్త ప్రకారముగ పూజ చేయించిన బ్రాహ్మణోత్తముని గంధ పుష్పాక్షతలచే బూజించి పండ్రెండు కుడుముల వాయనదానంబిచ్చి దక్షిణ తాంబూలము లొసంగి నమస్కారము చేసి, ఆ బ్రాహ్మణోత్తమునిచే ఆశీర్వాదము నొంది వరలక్ష్మీ దేవికి నివేదనము జేసి భక్ష్యాదులను బంధువులతోడనెల్లరును భుజించి తమకొ రకు వచ్చి కాచుకొని యుండెడు గుఱ్ఱములు, ఏనుగులు , మొదలగు వాహనములనెక్కి తమ యిండ్లకు బోవుచు ఒకరితో నొకరు

“ఓహో చారుమతీ దేవి భాగ్యమేమని చెప్పవచ్చును? వరలక్ష్మీ దేవి తనంతట తానే స్వప్నములో వచ్చి ప్రత్యక్షమాయెను. ఆ చారుమతీ దేవి వలన గదా మనకిట్టి మహా భాగ్యసంపత్తులు కలిగె’నని చారుమతీ దేవిని మిక్కిలి పొగడుచు తమతమ యిండ్లకు బోయిరి.

పిదప చారుమతి మొదలగు స్త్రీలందరూ ప్రతి సంవత్సరమున నీ వ్రతము జేయుచు పుత్రపౌత్రభివృద్ధి కలిగి ధనకనక వస్తు వాహనములతో గూడుకొని సుఖముగ నుండిరి. కావున ఓ పార్వతీ! ఉత్తమమైన యీ వ్రతమును బ్రాహ్మణాది నాలుగు జాతులవారును జేయవచ్చును. అట్లొనర్చిన సర్వసౌభాగ్యములును గలిగి సుఖమఉగనుందురు. ఈ కథను వినువారలకు , చదువువారలకు వరలక్ష్మీ ప్రసాదము వలన సకల కార్యములు సిద్ధించును.

## మంగళహారతి

రమణికి మంగళమనరే. కమలనయనకు నిటురమణమదకుంజరయానకూ సాధు సుకృత నిదానకు సిరులనింపు బింబాననకు కరకమలముక్తభక్తాభిమానికి |రమ|
లలితపల్లవపాణికి నీలజలధర నిభవేణికి , జలలోచను రాణికి, సాధుగుణ శ్రేణికి కలుము లీనెడి మొలకనవ్వులు కులుకు కలికికి తలిరుబుణికి |రమ| సారసదళ నేత్రకు సౌమ్యాధరకు శోభనగాత్రికి భూరికరుణా ధాత్రికి సమజితామైత్రికి, సకల దురితాలవిత్రికి క్షీరసాగర పుత్రికి |రమ| రమకు ,పోషితాశ్రితలోకకు శ్రీఘ్రముగనీయవే రత్న వధూమణికి పోషితాశ్రితలోకాలకూ దురితావనదాహకు, శేషదాసాన సరోరుహ శ్రీకరవార్ది గమనలోలకు రమకు |రమ|

శ్లో   లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూతసమస్తదేవవనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మందకటాక్ష లబ్ద విభవ ద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్

# శ్రీ మహాలక్ష్మ్యష్టకమ్

నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠేసురపూజితే, శంఖచక్ర గదాహస్తే మహాలక్ష్మి నమోస్తుతే
నమస్తే గరుడారూఢే డోలాసుర భయంకరి, సర్వపాపహరే దేవీ  మహాలక్ష్మి నమోస్తుతే
సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్ట భయంకరీ, సర్వపాపహరే దేవీ  మహాలక్ష్మి నమోస్తుతే
సిద్ధి బుద్ధి ప్రదే దేవీ భుక్తి ముక్తి ప్రదాయినీ,మంత్రమూర్తే సదాదేవీ మహాలక్ష్మి నమోస్తుతే
ఆద్యంత రహితే, దేవీ ఆదిశక్తి మహేశ్వరీ,యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మీనమోస్తుతే
స్థూల సూక్ష్మే మహారౌద్రే మహాశక్తి మహోదరే,మహాపాహరే దేవీ మహాలక్ష్మీనమోస్తుతే
పద్మాసన స్థితే దేవీపరబ్రహ్మస్వరూపిణీ, పరమేశీ జగన్మాత ర్మహాలక్ష్మి నమోస్తుతే
శ్వేతాంబర ధరే దేవీ నానాలంకార భూషితే, జగస్థితే జగన్మాత ర్మహాలక్ష్మి నమోస్తుతే
మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠేద్భక్తిమాన్నరః,
సర్వసిద్ధిమవాప్నోతిరాజ్యంప్రాప్నోతి
సర్వదా ఏకకాలే పఠేన్నిత్యం మహాపాపవినాశనమ్, ద్వికాలం యః పఠేన్నిత్యం ధనధాన్య
సమన్వితమ్ త్రికాలం యః పఠేన్నిత్యం మహాశత్రు వినాశనం , మహాలక్ష్మి ర్భవేన్నిత్యం ప్రసన్నావరదా శుభా
ఇత్యింద్రకృత మహాలక్ష్మ్యష్టక స్తవం సంపూర్ణం

ఫలశ్రుతి:  సర్వసంకటనాశనము, ఇష్టకామ్యార్థ సిద్ధి , ఉద్యోగలాభం, రాజభోగం, సర్వపాపవినాశనము, అష్టయిశ్వర్య ప్రాప్తి.